





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 12 | సంచిక : 8 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | బుధవారం 27 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


### గ్రామ పంచాయతీ ఎన్నికలకు
## ఎస్ఈసీ కసరత్తు

- తెలంగాణ పంచాయతీ ఎన్నికలు.. ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల
- ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల
- 29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం
- సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.



## ఈ నెల 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు..
# 'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక
- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. నివేదిక

ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా, అసెంబ్లీలో నివేదికపై చర్చ జరిపిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరఫున కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఒకవేళ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

### అసలు రేవంత్ రెడ్డి ఎవరు?: ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆగ్రహం

- బీహార్ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి జోక్యం ఏమిటన్న ప్రశాంత్ కిశోర్
- రేవంత్ రెడ్డికి బీహార్‌లో ఏం పని అని నిలదీత
- బీహార్‌ను అవమానించాడని ఆగ్రహం



హైదరాబాద్ పెన్ పవర్:మాజీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ రాజకీయాల్లో రేవంత్ జోక్యం చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. "అసలు రేవంత్ రెడ్డి ఎవరు? బీహార్‌లో ఆయనకు ఏం పని?" అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

### బీజేపీలో నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నరు..

- సొంత పార్టీ నేతలపై ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం
- సంస్థాగత ప్రధాన కార్యదర్శికి ఫుట్‌బాల్ కానుకగా ఇచ్చి నిరసన
- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై అసంతృప్తి
- ఒకరిని కలిస్తే మరొకరిని కలవమంటున్నారని ఆవేదన



హైదరాబాద్ పెన్ పవర్:పార్టీలో తనను ఫుట్‌బాల్ లా ఆడుకుంటున్నారంటూ బీజేపీ నాయకుడు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారాలపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

వివరాలు 2లో..



**సెలవు**

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. నేడు(బుధవారం) వినాయక చవితి సందర్భంగా పెన్ పవర్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 29.08.2025

### నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు



- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- నేడు ఏడు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక
- అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తను న్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా

వివరాలు 2లో..

### కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా... పీసీసీ చీఫ్ ఒక గజినీ



- బీజేపీ ఎంపీల గెలుపుపై దొంగ ఓట్ల ఆరోపణలను ఖండించిన బండి సంజయ్
- ఆరు గ్యారంటీల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్న
- కరీంనగర్‌లో ఒకే మైనారిటీ ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం లోకి వస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వ తంగా తప్పుకుంటానని కేంద్ర మంత్రి

వివరాలు 2లో..

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు

- దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు ఆరోపణలు
- కూటమి సర్కారుపై షర్మిల విమర్శలు
- రీ-వెరిఫికేషన్ పేరుతో అర్హులను వేధిస్తున్నారని ఆరోపణ
- బోగస్ పెన్షన్ల ఏరివేతను స్వాగతిస్తున్నామన్న షర్మిల
- అనర్హుల జాబితాను మరోసారి పరిశీలించాలని ప్రభుత్వానికి డిమాండ్

పెన్ పవర్ డెస్క్:దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శిం చారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగు ల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వం లేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ,

వివరాలు 2లో..



### ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు
#### పాకిస్థాన్‌కు సీడీఎస్ పరోక్ష హెచ్చరిక

- ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేసిన సీడీఎస్
- శాంతిని కోరుకోవడాన్ని బలహీనతగా చూడొద్దని పరోక్ష హెచ్చరిక
- శక్తి లేని శాంతి కేవలం ఒక ఊహ మాత్రమేనని వ్యాఖ్య
- భవిష్యత్ యుద్ధాల స్వరూపాన్ని నిర్దేశించే నాలుగు కీలక అంశాల ప్రస్తావన
- వికసిత భారత్ కోసం ఆత్మనిర్భరత అవసరమని ఉద్ఘాటన
- ఆర్మీ వార్ కాలేజీలో 'రణ్ సంవాద్' సదస్సులో ప్రసంగం

వివరాలు 2లో..



### నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు..
## పోక్సో కేసులో దోషికి 51 ఏళ్ల జైలు శిక్ష



నల్గొండ: పెన్ పవర్:పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషికి 51 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది.

వివరాలు 2లో..



### క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..
## ఇక మనమే గ్లోబల్ హబ్

- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం
- 100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని
- భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని మోదీ పిలుపు
- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని

పెన్ పవర్ డెస్క్:ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమ తుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈ వీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ పార్టీ ఎదగడానికి ఎంతదూరం?

ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు. ఒక్క సినిమా చేస్తే చాలు పార్టీని ఏడాది పాటు నడపటానికి అవసరమైన డబ్బులు సమకూరుతాయి.

**ఇతర నేతలకు భిన్నంగా...**

అందులో పవన్ కల్యాణ్ కు, రాజకీయ నేతలకు మధ్య చాలా తేడా ఉంది. ఏదో చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారు. వారసత్వంగానో లేక రాజకీయాల్లో పదవులు సంపాదించుకుని సొమ్ములు మూటగట్టుకుందామన్న ధ్యాస కూడా లేదు. తాను ఫీలయితే సొంత డబ్బులు అయినా ఇచ్చి ఆ సమస్యకు పరిష్కారం చూపడంలో ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ముందుంటారు. అటువంటి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా జోడీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తుందని ఆశించారు. అయితే అనేక కారణాలు ఆయన కాళ్లకు బ్రేకులు వేశాయనే చెప్పాలి.

**పధ్నాలుగు నెలల నుంచి...**

ఎందుకంటే గత పధ్నాలుగు నెలల నుంచి పవన్ కల్యాణ్ తనకు బాధ్యత అప్పటించిన మంత్రిత్వ శాఖలో విజయం సాధించినప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా మాత్రం ఆశించిన రీతిలో పనితీరు లేదన్నది ప్రజాభిప్రాయంగా వినిపిస్తుంది. ఏ విషయంలోనూ కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెప్పే పనికి దూరంగా ఉంటుండటంతో కొంత పవన్ ఇమేజ్ రాజకీయంగా డ్యామేజీ అయిందనే చెప్పాలి. అయితే పవన్ కల్యాణ్ అంటే నేటికీ అభిమానమున్న జిల్లాలు కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడ కూడా 2024 ఎన్నికల కంటే ముందున్న పరిస్థితులకు భిన్నంగా మారాయి. అయినా రెండు జిల్లాల్లోనే నేటికీ పవన్ కల్యాణ్ పార్టీ బలంగా ఉండటంతో మిగిలిన జిల్లాల్లో బలహీనంగా ఇప్పటికీ కొనసాగుతుండటంతో రానున్న ఎన్నికల నాటికి పవన్ రంగంలోకి దిగి మార్పుకపోతే మరింత దిగజారే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.

# కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా... పీసీసీ చీఫ్ ఒక గజినీ

- మొదటి పేజీ తరువాయి

బండి సంజయ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని, కరీంనగర్‌తో పాటు 8 నియోజకవర్గాల ప్రజలను అవమానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తి దొంగ ఓట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "గతంలో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పుడు, ఒక బీసీగా స్పందించానని చెప్పిన మహేశ్ గౌడ్, ఇప్పుడు నేను బీసీని కాదని చెప్పడం విడ్డూరం. ఆయన్ను చూస్తే నాకు గజినీ సినిమా గుర్తుకొస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. దొంగ ఓట్ల గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, జగిత్యాలలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, పెంచుతామన్న పింఛన్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడికి పోయాయి రేవంత్ రెడ్డి?" అని నిలదీశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ నేతలను రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నయా పైసా కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు.

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లోని కొన్ని మైనారిటీ ఇళ్లలో ఒక్కో ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. "భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారు? హిందూ పండుగలకు గుళ్లలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గం" అని మండిపడ్డారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి రోహింగ్యాలు పెద్ద ఎత్తున ప్రవేశించారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు ఆడేది కాంగ్రెస్ నేతలేనని ఆయన విమర్శించారు.

# నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు.. పోక్సో కేసులో దోషికి 51 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. క్రైమ్ నం.242/2021, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. (S.C. నం.94/2022)లో, తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన

నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.

అత్యాచారానికి 20 సంవత్సరాల కారాగార శిక్ష, POCSO చట్టం కింద మరో 20 సంవత్సరాల కారాగార శిక్ష, SC/ST (సంబంధిత సెక్షన్) చట్టం కింద 10 సంవత్సరాల కారాగార శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీటితో పాటు.. IPC సెక్షన్ 506 కింద ఒక సంవత్సరం కారాగార శిక్షను కూడా విధించారు. బాధితురాలు.. 16 ఏళ్ల బాలిక (ST కమ్యూనిటీకి చెందిన అమ్మాయి).నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు.

జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో(ఆగస్ట్ 2025) ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్‌ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్‌బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.

పదేండ్ల పాటు సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. పోలీసులు సమర్పించిన ప్రూఫ్స్?తో సెక్షన్ 376–ఏ, 302, 201 , లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం 2012లోని సెక్షన్ 6 కింద నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్?చార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- మొదటి పేజీ తరువాయి

విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కొన్ని జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఉదయం వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రానున్న రెండ్రోజుల్లో పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తాయని అంచనా వేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తూర్పు తెలంగాణలోని జిల్లాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఇక రేపు ఖమ్మం, కొమురంభీం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని తెలిపింది. వీటితో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన నివేదికలో స్పష్టం చేసింది.

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం.. ఇక మనమే గ్లోబల్ హబ్

- మొదటి పేజీ తరువాయి

పెట్టను న్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్–జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.

గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు.

భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## బీజేపీలో నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నరు..

- మొదటి పేజీ తరువాయి

రామచందర్ రావును కలవమని చెబుతున్నారని, ఆయనను కలిస్తే అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరిని సంప్రదిస్తే మరొకరి పేరు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## అసలు రేవంత్ రెడ్డి ఎవరు?: ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

బీహార్‌తో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటని, ఆయన స్థాయి ఏమిటని ప్రశాంత్ కిశోర్ నిలదీశారు. ఒకవైపు బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడి, మరోవైపు అదే బీహార్‌కు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీహార్‌ను అవమానించే నాయకులను కాంగ్రెస్ కలిగి ఉందని, ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు

- మొదటి పేజీ తరువాయి

"బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటి సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ–వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. "వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆమె హితవు పలికారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు. అర్హులుగా తేలిన వారి పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

' 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు, అది ఇప్పటికీ కొనసాగుతోంది" అని త్రివిధ దళాధిపతి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీ వార్ కాలేజీలో మంగళవారం ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు.

ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, "భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్ళం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు" అని అన్నారు. గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. "రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనా వేసేవారు. కానీ ఇప్పుడు, ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి" అని ఆయన తెలిపారు. 'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం 'సశస్త్ర', 'సురక్షిత్', 'ఆత్మనిర్భర్'గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ 'రణ్ సంవాద్' సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించనున్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీపీ బోయిన కుమారి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,**ఆగస్టు26:కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి కోరారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఆమె మంగళవారం ఉదయం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే మాత్రమే బయటకు రావాలని, వాగులు, కాలువలు దాటేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉండడంతో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.వర్షాల కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు నీటిని మరిగించి చల్లార్చి తాగాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు తాకకూడదని, వర్షాలకు వాటిలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సూచించారు. వర్షాలపై నిరంతరం గమనిస్తూ ప్రతి గ్రామంలో పరిస్థితిని పర్యవేక్షించాలని, అలాగే అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు



## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ









**పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 26:**స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామ్ కీ ఫౌండేషన్ విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ వారు మంగళవారం విశాఖ ఫార్మసిటీ ఆవరణలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ బక్షి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ప్లాస్టపారిస్ చేసిన గణపతి విగ్రహాలను చెరువులు, నీటి కుంటలు, సముద్రంలో కలపటం వలన నీటి కాలుష్యం అవడమే కాకుండా ఇది మానవ ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో మట్టి విగ్రహాలతో పూజించి నిమజ్జనం చేసినప్పుడు మట్టి విగ్రహాలు పర్యావరణం పై ఎలాంటి చెడు ప్రభావం చూపవన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణ నిపుణులు వీటిపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో కొంత మార్పు వచ్చిందని భవిష్యత్తులో అందరూ మట్టి విగ్రహాలను మాత్రమే పూజించే స్థాయికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఉమెన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జనన, మరణ రిజిస్ట్రేషన్ -ఆస్పత్రులకు సి.ఆర్.ఎస్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి



**విశాఖ దక్షిణం పెన్ పవర్, అక్టోబర్ 26** :జనన మరణ రిజిస్ట్రేషన్ల కోసం నగరంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినిక్‌లు సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సి.ఆర్.ఎస్) పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు కావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఇప్పటికే నమోదు కానివారు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ప్రజా ఆరోగ్య విభాగాన్ని సంప్రదిం చి యూజర్ ఐడి పొందాలని సూచించారు.
అలాగే పుట్టిన తేదీ నుండి 15 సంవత్సరాలు దాటిన పిల్లల పేర్లు జనన ధ్రువీకరణ పత్రంలో నమోదు చేయడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు గడువు 2026 జనవరి 21 వరకు మాత్రమేనని, ఆ తర్వాత 15 ఏళ్లు దాటిన వారికి పేర్లు నమోదు చేయబడవ ని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి**



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 26:**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపర్యావరణాన్నికాపాడుకోవడంలో భాగంగా మట్టి విగ్రహాలను వినాయక చవితికి వాడాలని అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి పిలుపునిచ్చారు. ఈ మేరకు అరకు మాజీ ఎంపీ మాధవి పర్యావరణ రహిత మట్టి వినాయకుడిని మరియు 21 పత్రులను పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి అందించి ముందస్తుగా వినాయక శు భాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా అందరూ కూడా పర్యావరణ రహిత అందరు కూడా మట్టి వినాయకుని పూజించాలని ఈ సందర్భంగా అరకు నియోజవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ అంతర్జాతీయ క్రీడల పై అవగాహన సదస్సు.




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 26 :** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మర్రిపాలెం, నింజా అకాడమీ సంయుక్తంగా భవిష్యత్ లో స్పోర్ట్స్ మరియు గేమ్స్ నిర్వహించడానికి అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ, స్థాయిలో ప్రాముఖ్యత గురించి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రముఖ క్రీడాకారులు, శాప్ ప్రతినిధి . ఏ. త్రిమూర్తులు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థినులకు క్రమ శిక్షణ,నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి అనే విషయం పై చర్చించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కర్రి.సుధ, ఫిజికల్ డైరెక్టర్ కె. లక్ష్మి నరసమ్మ, తుమ్మిడి బ్రదర్స్ మేనేజర్ శ్రీనివాసు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో కాఫీ పర్పింగ్ యూనిట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**మండలంలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలి**

**ఎంపీపీ బోయినకుమారి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్ట్ 26:**గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయినకుమారి సోమవారం పాడేరులో నిర్వహించిన జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ సమీక్ష సమావేశంలో మండలంలోని కీలక సమస్యలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గూడెం కొత్త వీధి మండలంలో ఎక్కువ సంఖ్యలో రైతులు కాఫీ సాగు చేస్తుండగా, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న కాఫీ పర్పింగ్ యూనిట్ పనులు మధ్యలోనే ఆగిపోయాయని, ఆ యూనిట్‌ను తక్షణమే పూర్తిచేయాలని కోరారు. గిరిజనులు ఆధికంగా నివసించే కాఫీ పంటకు అధిక ప్రాధాన్యత ఉన్నందున, ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న కాఫీ పర్పింగ్ యూనిట్‌ను మా గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, మండలంలోని పలు పాఠశాలల్లో ఇప్పటికీ ఉపాధ్యాయుల నియామకం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల లేమి వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆమె అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రహదారి పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఆర్‌వి నగర్ నుండి పాలగడ్డ వరకు రహదారి పనులు పూర్తిచేయాలని కోరారు. అలాగే, సీలేరు విద్యుత్ కేంద్రంలోని పంప్ స్టోరేజ్ పనులను నిర్వాసితులకు పునరావాసం కల్పించిన అనంతరం మాత్రమే ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు.



## ఉద్యానవన మొక్కలు పంపిణీ...!



**మొక్కలు పంపిణీ చేస్తున్న ఎం వి వి ప్రసాద్**

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 26** :మండలంలోని 33 పంచాయితీల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్ల మొక్కలను ఏపిఓ అప్పలరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కొయ్యూరులో మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్నారని ప్రసాద్ తెలియజేశారు. పంపిణీ చేసిన మొక్కలు సపోటా, కొబ్బరి, డ్రాగన్, ఆవకాడో మామిడి, పామాయిల్ వంటి ఆదాయాన్ని చేకూర్చే మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేసారు. కావున రైతులు ఈ పండ్ల మొక్కలు సాగు చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడిపోయిన చక్కరావు (చిన్న) , టి ఏ ఉమామహేశ్వరి, వి ఆర్ పి రాజు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.కొయ్యూరు మండలం లో మొత్తం 1563 ఎకరాలకు గాను ఈ పండ్ల మొక్కలను పంపిణి చేయడం జరుగుతుంది అని ఏపీఓ అప్పలరాజు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





● జనసేన పార్టీ నాయకుల హెచ్చరిక

**అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆగస్ట్ 26:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడురోజులపాటు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంచుల పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు గుండ్ల రఘు వంశీ మరియు దామనపల్లి జనసేన పార్టీ అధ్యక్షుడు మాదల సతీష్ కుమార్ ప్రజలకు సూచనలు చేశారు. వర్షాల ప్రభావంతో తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాల్లో నీటి ముట్టడి అవకాశముండడంతో స్థానికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.వాగులు, నదులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలి.శిథిలావస్థలో ఉన్న గోడలు లేదా ఇళ్ల వద్ద ఉండరాదు.చిన్న పిల్లలు, వృద్ధులు అనవసరంగా బయటికి వెళ్లకుండా చూడాలి. అవసరమైతే ప్రభుత్వ అధికారులతో లేదా గ్రామ పంచాయతీతో సంప్రదించాలి అని తెలిపారు.చిక్కుల్లో ఉన్నవారికి తక్షణ సహాయం అందించాలి.ఏదైనా అత్యవసర పరిస్థితిని సంబంధిత అధికారులకు తెలియజేయాలి.అధికారిక సమాచారాన్ని, వార్తలలోని అలర్టను క్రమం తప్పకుండా గమనించాలి.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం, సూచించిన జాగ్రత్తలను పాటించడం అత్యంత అవసరం. ప్రకృతి విపత్తుల సమయంలో ఒకరినొకరు సహాయపడుతూ, సమాజ బాధ్యతను నెరవేర్చాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఎండాడ అగ్నిమాపక కేంద్రాన్ని శంకుస్థాపన


- **హెూం మంత్రి అనిత**
- **భిమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

**పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు.**

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 26** :ఎండాడలో అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన చేశాం 15 ఫైనాన్స్ నిధులతో సుమారు 2.25 కోట్లతో శంకుస్థాపన చేయడం జరిగింది వీలైనం త త్వరగా ప్రజలకి అందుబాటులోకి తీసుకొ స్తాం ఎటువంటి ఆధారాలు లేకుండా వికలాం గుల పెన్షన్ పై ఆరో పణలు చేస్తున్నారు ప్రచారం చేయడానికి వాళ్ళు మీడియా సంస్థలు ముందు కు వచ్చాయి తప్పనిసరిగా ఆరోపణ తిప్పుకొట్టే బాధ్యత మేము తీసుకుంటున్నాం అర్హులైన వికలాంగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు తొలగింపబడవు.

# అనకాపల్లిలో 126 అడుగుల భారీ గణపతి





**గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అవకాశం**

**అనకాపల్లి, పెనపవర్, ఆగస్టు 26:** విశాఖపట్నం జిల్లా అనకాపల్లి పట్టణం ఇప్పుడు అందరి చూపులు ఆకర్షిస్తోంది. ఇక్కడ 126 అడుగుల భారీ గణపతి విగ్రహం రూపుదిద్దుకుంటోంది. దేశంలోనే అతిపెద్దదైన ఈ విగ్రహం గిన్నిస్ బుక్‌లో నమోదు కావచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఈ విగ్రహాన్ని ప్రముఖ శిల్పి కామదేను ప్రసాద్ పర్యవేక్షణలో 30 మంది కార్మికులు దాదాపు నెలరోజులుగా తయారు చేశారు. భారీ వినాయకుడి విగ్రహం తయారీకి పది టన్నుల బంక మట్టిని వినియోగించారు. మండపం ఎటువంటి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం కోసం 90 టన్నుల సర్వే కర్రను వినియోగించారు. వినాయకుని వస్త్రధారణకు వివిధ రకాల రంగులు కలిగిన 150 మీటర్లు వస్త్రం అవసరం అయింది అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్వాహకుల వివాదం మధ్య విగ్రహం మండపం పనులు నేటికి పూర్తి కావచ్చింది.

వినాయక చవితి రోజు బుధవారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. వచ్చే సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. నిత్యం రోజుకో సాంస్కృతిక కార్యక్రమం, ఆధ్యాత్మిక పోటీలు నిర్వహిస్తారు. 5,000 మందికి పైగా శ్రీహరి సేన సభ్యులు భక్తుల సేవలో పాల్గొంటారు. సుమారు పది లక్షల మంది భక్తులు దర్శనం చేసుకుంటారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా జీవీఎంసీ ఫైర్ వివిధ శాఖల అధికారుల సమావేశం తో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సందర్శకులు సౌకర్యార్థం ఉచిత పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేశుని నైవేద్యం కోసం భారీ ఎత్తున లడ్డూలు తయారు చేసి అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పంచుతున్నట్లు తెలిపారు.

ముఖ్య వివరాలు:

ఉచిత దర్శనం: ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు ఉంటుంది.

అన్నదానం: సెప్టెంబర్ 22న 30 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

నిమజ్జనం: సెప్టెంబర్ 23న విగ్రహం ఏర్పాటు చేసిన వద్దే నిమజ్జనం జరుగుతుంది.

ఈ ఉత్సవాలకు సుమారు 70 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, దేశవ్యాప్తంగా 20 నుంచి 25 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరి సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ కన్వీనర్ బుద్ధ భూలోక నాయుడు పేర్కొన్నారు. భారీ గణనాథుని ఏర్పాట్లు సమీక్షించేందుకు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ టిడిపి నాయకుడు దాడి రత్నాకర్ సందర్శించి కమిటీ సభ్యులకు తగిన సూచనలు చేశారు.

## మహిళ హత్య కేసులో కూతుర్లు మేనల్లుడే ముద్దాయిలు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 26:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా
సంచలనం కలిగించిన మహిళ హత్య కేసులో ప్రధాని నిందితులు కూతుర్లు మేనల్లుడుగా అనకాపల్లి పోలీసులు గుర్తించారు. రెండు వారాల క్రితం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం పాట జంగాలపాలెం గ్రామ సమీపం అటవీ ప్రాంతంలో సగం కాలిన, గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు వివిధ ప్రసారమధ్యల ద్వారా ప్రకటనలు ఇవ్వగా విశాఖపట్నం కూర్మాన్నపాలెం చెందిన వ్యక్తి గుర్తించి పోలీసులకు మహిళకు సంబంధించిన వివరాలను తెలిపారు. హత్యకు గురైన మహిళ గా గుర్తించారు ఆమె రాజీవ్ నగర్ కూర్మన్నపాలెం లో వంటరిగా నివాసం ఉంటుంది. ఈమె భర్త కత్తర్లో ఉద్యోగం చేస్తున్నాడు వీరిద్దరికీ చాలా కాలంగా విభేదాలు ఉన్నాయి. ఈమెకు ఇద్దరు కూతుర్లు పెద్దమ్మాయి జలంధర్ పంజాబ్ యూనివర్సిటీలో చదువుతుండగా చిన్నమ్మాయి అక్కయ్యపాలెం లోని ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతుంది. తల్లిని చూసేందుకు ఇంటికి వచ్చిన 15 ఏళ్ల కూతురు తల్లి సెల్ ఫోన్లో అసభ్యకర వీడియోలు ఆమె నగ్న ఫోటోలు చూసి నిలదీసింది. దీంతో వీరిద్దరికీ మధ్య గొడవ జరిగింది. ఇదే విషయాన్ని తన అక్కకు తెలపడంతో తల్లి ప్రవర్తన పై వీరిద్దరూ కోపం పెంచుకున్నారు. అప్పటికే మేనల్లుడు మురళీధర్ తో సంతు కి ఆస్తి వివాదాలు ఉన్నాయి. తల్లి ప్రవర్తన విషయమే అనూష ఆమె చెల్లెలు మురళీధర్ తో చర్చించారు. ఇదే అదునుగా భావించిన మురళీధర్ సంతు హత్యకు ఇద్దరు కూతుర్లను ఒప్పించాడు. దానికి ఇద్దరక్క చెల్లెలు ఓకే చేయడంతో సంతు హత్యకు ప్లాన్ సిద్ధం చేశారు. మురళీధర్ తన స్నేహితుడు కారును తీసుకొని నగర శివారులో ఉన్న పెట్రోల్ బంక్ లో ఐదు లీటర్ల పెట్రోల్ కొనుగోలు చేశాడు. సంతును హత్య చేసేందుకు మంచం పట్టిని సిద్ధం చేశారు. అనుకున్న ప్రకారం సంతు నిద్రిస్తుండగా ఆమె చాతి భాగంపై కూర్చుని మెడకు తవ్వాలతో బిగించుగా పెద్ద కూతురు అనూష అరవకుండా నోరు మూసింది చిన్న కూతురు సంతు చేతులతో ప్రతిఘటించకుండా ఆమె చేతులను పట్టుకొని సహాయం చేసింది. అనంతరం బెడ్ షీట్ తో సవాన్ని చుట్టి మంచం పట్టితో శవాన్ని కట్టి కారులోకి తరలించారు. అక్కడినుంచి సబ్బవరం మండలం భాడజంగాలపాలెం సమీపంలో అటవి ప్రాంతంలో ప్లాస్టిక్ బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ తో మృతదేహాన్ని తగలబెట్టారు. శవం తగలబడుతుంది అని నిర్ధారించుకున్న తర్వాత తిరిగి అదే కారులో ఇంటికి వచ్చారు. ఎటువంటి ఆధారాలు దొరక్కూడదనే ఉద్దేశంతో మురళీధర్ కారును శుభ్రం చేసి సెల్ఫోన్లోని సిమ్ములను ధ్వంసం చేశారు. పోలీసులు ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రకటనలు చేయడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు ఆమె వివరాలు తెలిపారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అసలు విషయాన్ని రాబట్టారు. నిందితులను ఇద్దరినీ కోర్టు ఆదేశాలతో రిమాండ్ కు పంపగా మరొకరుని 15 సంవత్సరాలు వయసు ఉండడంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ మాకు వద్దు...!





- **హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలి..**
- **పవర్ ప్రాజెక్టు కోసం నిర్వహించే గ్రామ సభను అడ్డుకుంటాం.**
- **ఆదివాసి గిరిజన సంఘం హెచ్చరిక.**

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 26** :హుకుంపేట మండలం భూర్జ,మజ్జివలస పంచాయతీ పరిధిలలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం అనుమతులను తక్షణమే విరమించుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత ప్రజలతో కలిసి స్థానిక రెవెన్యూ తహసిల్దార్ వారికి ప్రాజెక్టు వ్యతిరేక పత్రం. సమర్పించారు.
ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి క్రిష్ణరావు మాట్లాడుతూ ఆదివాసీల ప్రత్యేక హక్కులు చట్టాలను గంగలో కలిపే ప్రయత్నం చేస్తూ. షెడ్యూల్ ప్రాంత భూములను ప్రభుత్వం అదానికి కట్టబెట్టాలని చూస్తోందన్నారు. ఇలాంటి చర్యలను. గిరిజన సంఘం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు.
బాధిత ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని అయన అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ అనుమతులను నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు,ప్రభుత్వం రేపు అనగా ఆగస్టు 28న నిర్వహించే గ్రామసభను బాధిత ప్రజలు వెతిరేకిస్తున్నారని వారు తెలియజేశారు గ్రామసభను అడ్డుకుంటామని హెచ్చరించారు.అనంతరం పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెల్లి ప్రాజెక్టు వ్యతిరేక పత్రం. అందజేసినట్టు ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు. తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీటీసీ హరిబాబు, సర్పంచ్ పంగి మొత్తి వైస్ ప్రెసిడెంట్ సాంబే లక్ష్మీ కృష్ణంరాజు సురేష్ పరశురామ్ గిరిజన సంఘం నాయకులు కృష్ణమూర్తి మరియు బాధిత ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు .

## అనకాపల్లి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ కాసులు దండుకోవడంలో పక్కా ప్లానింగ్

- చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్న జీవీఎంసీ కమిషనర్






**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 26** :శవాల మీద పేలాలు ఏరుకుంటున్నట్లు అనకాపల్లి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై వచ్చే ఫిర్యాదులపై చాలా చక్కగా ప్లాన్ చేసి డబ్బులు గుంచుకుంటున్నారు. అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు నేరుగా గాని లేదా పత్రికల్లో వచ్చిన వార్తలపై గాని ఏదైనా గాని కాదేది కవితకి అనర్హం అన్నట్టు ఫిర్యాదు వస్తే చాలు పిండం మీద కాకులు వాలినట్లు వాలి అక్రమ నిర్మాణదారుల దగ్గర కాకులు పడుచుకుతినట్లు తింటున్నారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలులే ఉదాహరణ దీనిని బహిర్గతం చేస్తూ అనకాపల్లి సిపిఐ జిల్లా కమిటీ నాయకులు బహిరంగంగానే ప్రెస్ మీట్ పెట్టి జీవీఎంసీ దందాపై ఏకకరువు పెట్టారు. అక్రమ కట్టడాల సంబంధించి వసూళ్లు దందా అంతా ఓకే అయితే పక్క బిల్డింగ్ ప్లాన్ ఉండి నిర్మాణం కోసం రోడ్డుపై వేసిన మెటీరియల్ తొలగించాలంటూ నానా హడావిడి చేసి డబ్బులు దోచుకుంటున్నా వైనాన్ని సిపిఐ నాయకులు బహిరంగంగానే ఎండగట్టారు. నాకేంటి సిగ్గు నలుగురు నవ్విపోదురు గాక అన్నట్టు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఎందరు ఎన్ని విమర్శలు చేసిన పై స్థాయి నుండి కింద స్థాయి వరకు అంతా సిగ్గు ఎగ్గు లేకుండా తందాలు కొనసాగిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు సైతం బుట్ట దాఖలు చేస్తూ కలెక్టర్ ను తమ తప్పుడు నివేదికలతో బోల్తా కొట్టిస్తున్నారు. ఫిర్యాదుదారుడు తన సమస్య పరిష్కారం కాలేదని మొరపెట్టుకున్న మరోసారి నీ ఫిర్యాదుని రీ ఓపెన్ చేసుకొని వెటకారమైన సమాధానాలతో అవమానిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడంతో ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని అయోమయ స్థితిలో ఫిర్యాదుదారుడు ఉన్నాడు. అనకాపల్లి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ కార్యాలయంకు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై ఎలా డబ్బులు దండుకోవాలో అక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారికి వెన్నతో పెట్టిన విద్య ఇతని ఆగడాలకు జోనల్ కమిషనర్ సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అందిన కాడికి కాసులన్నీ టౌన్ ప్లానింగ్ అధికారికి దోచుకుంటుంటే అడిగిన వారందరికీ తాను సమాధానం చెప్పాల్సి వస్తుందని తల పట్టుకుంటున్నాడు. టౌన్ ప్లానింగ్ విభాగంపై చర్యలు తీసుకోలేక అనకాపల్లి నుండి వెళ్లిపోవడానికి సైతం సిద్ధంగా ఉన్నారు. అనకాపల్లి టౌన్ ప్లానింగ్ పై ఉన్నత అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. బహిరంగంగానే సిపిఐ నాయకులు ఎన్నడూ లేని విధంగా టౌన్ ప్లానింగ్ అధికారుల ఆగడాలపై ధ్వజమెత్తరంటే ఈపాటికి ఇక్కడ పరిస్థితి అర్థమవుతుంది. ఉన్నతాధికారులు చర్యలు ఈ విభాగంపై శూన్యమని గ్రహించిన సిపిఐ నాయకులు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేస్తున్నారంటే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది.

## పద్మనాభం మండలంలో దివ్యాంగులకు ఉపకార పథకాల గుర్తింపు శిబిరం





**పద్మనాభం, పెన్ పవర్ ఆగస్టు 26** :పద్మనాభం మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ, విశాఖపట్నం ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగుల కోసం గుర్తింపు అసెస్మెంట్ శిబిరం నిర్వహించారు.
మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుండి 80 మంది దివ్యాంగులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. వారిలో 30 మందిని ఉపకరణాల పంపిణీ కొరకు గుర్తించారు.
ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు కే. రాంబాబు, మండల అభివృద్ధి అధికారి యం. విజయ్ కుమార్, మండల వైద్య అధికారి లీల ప్రసాద్, మండల ప్రజా నాయకులు హాజరయ్యారు. అలాగే ది ఎబిలిటీ పీపుల్ సంస్థ ప్రతినిధి వంశీతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల భవనంపై కూలిన భారీ వృక్షం.





తృటిలో తప్పిన పెను ప్రమాదం.
వర్షంలో భయాందోళనతో పరుగులు తీసిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు.

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 26** అల్లూరు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆదర్శ. ప్రాథమిక పాఠశాలపై భారీ వృక్షం కూలింది. ఆ సమయంలో దాదాపు 30 మంది విద్యార్థులు విద్యార్థులు మరియు ఐదు ఉపాధ్యాయులు భవనంలో వున్నారు దీంతో ప్రాణ భయంతో విద్యార్థులు ఉపాధ్యాయులు వర్షంలో పరుగులు తీశారు. ఈ భారీ వృక్షం పెను శబ్దంతో పాఠశాల భవనంపై పడడంతో. విద్యార్థిని విద్యార్థులు భయంతోలని గురయ్యారు కాగా ఎవరికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

## వార్డుల విభీకరణను వ్యతిరేకిస్తున్న స్థానికులు



**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 26:**విశాఖ పార్లమెంటు,గాజువాక నియోజకవర్గం లో ఉన్న 85, 79, 78 వార్డులు పెందుర్తి జోన్-2 లో కలపడాన్ని ప్రజలందరూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఒకవేళ పరిపాలన సౌలభ్యం కోసం విభజన చేస్తే గాజువాకను రెండు జోన్లుగా విభజించి అగనంపూడిలో జూన్ -2 ఏర్పాటు చేయవలసిందిగా విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ గారిని 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో 85వ వార్డ్ నాయకులు కలిసి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో గాజువాక జోన్ లోనే ఆ యొక్క వార్డులు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, బందారు ఛందు, కసిపల్లి శ్రీను, పలక అచ్యుతు తదితరులు పాల్గొన్నారు..::.

## ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల పై అభ్యంతరాలు ఉంటే తెలపండి

- డి.ఆర్.ఓ., వై. సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగష్టు 26:** ఓటరు జాబితా లో మార్పులు చేర్పుల పై అభ్యంతరాలు, పొరపాట్లు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు రాజకీయ పార్టీల నేతలు కు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం వారు ఓటరు జాబితా ప్రక్రియ గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని రాజకీయ పార్టీల నేతల కు డి.ఆర్.ఓ. తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కొరకు, ఓటురు తొలగింపు కొరకు మరియు ఓటురు ఐ డి కార్డు సవరణాల కొరకు 1354 దరఖాస్తులు వచ్చాయన్నారు వీటి లో 820 ధరకూస్తులు పరిష్కరించామ న్నారు 534 దరఖాస్తులు పరిశీనాలలో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాల ని డి అర్వో రాజకీయ పార్టీల ప్రతినిధుల ను కోరారు. ఓటరు జాబితా లోని మార్పులు చేర్పుల కు సంబంధించిన అభ్యంతరాలు, సమస్యలు ఉంటే తమకు తెలిపాలన్నారు. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు, పరస్పర అనుకూల మైన సలహాలు, సూచనలు అందించేందుకు రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ మావేశంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, ఉప తహసీల్దార్ ముజీబ్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాస రావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి గున్న బాబు, బి ఎస్పీ పార్టీ ప్రతినిధులు పి దుర్గ రావు, గంటా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక ప్రతిమలు పంపిణి





**గాజువాక : పెన్ పవర్ ఆగస్టు 26:**జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి సీత రామలింగేశ్వర స్వామి ఆలయం లో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణి చేసారు.వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం పాల్గొని భక్తులు కి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా రంగులు, ప్లాస్ట ఆఫ్ పారిస్ తో చెరువులు, నదులు కలుషితం అవ్వుతున్నాయి అని భూగర్భ జలాలు కూడా కలుషితం అయిపోతున్నాయి అని అందుకే మట్టి వినాయక ప్రతిమలు కి పూజలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మాటూరి రాము, కర్రి కృష్ణ, మింది గోవిందా, కోరుకొండ శ్రీధర్, మింది పేరయ్య, పాల్గొన్నారు అనంతరం వార్డు పరిధిలో తిరుమల నగర్లో కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో కూడా మట్టి విగ్రహాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో పరమానందం, విశ్వేశర్రావు, సన్యాసిరావు. వసంత రెడ్డి.శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

- ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూడాలి
- ఈ నెల చివరి నాటికి శతశాతం ప్రవేశాలు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.
- క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష



**అనకాపల్లి (కలెక్టరేట్ ), ఆగష్టు 26** : వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అన్ని రకాల పరిశుభ్రత, భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు ఆదేశించారు. ఆహారం కలుషితం కాకుండా హాస్టల్ వార్డెన్లు అప్రమత్తతగా ఉండాలని, అశ్రద్ద వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు.

శిథిలావస్థలో ఉన్న భవనాలు గుర్తించి , విద్యార్థులను పూర్తి సురక్షిత భవనాలలో ఉంచాలన్నారు. పూర్తి భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లాలో సాంఘిక సంక్షేమ,. వెనకబడిన తరగతుల, ట్రైబల్ వెల్ఫేర్, గురుకులాలు, ఇంటర్మీడియట్ , విద్యా శాఖ , కాలేజీ ఎడ్యుకేషన్ తదితర అధికారులతో వసతి గృహాల పరిశుభ్రత, ప్రవేశాలు , పిల్లల భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంక్షేమ వసతి గృహాలలో అన్ని రకాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని వసతి గృహాలలో వెంటనే వాటర్ ట్యాంకులు శుభ్రపరిచి, క్లోరినేషన్ తప్పక చేయాలని అన్నారు. ఇది ప్రతి పదిహేను రోజుల వ్యవధిలో తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. ఆహారం కలుషితం కాకుండా వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడగాలి అన్నారు. వసతి గృహాలలో ఎక్కడా చెత్త, వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ప్రతి స్విచ్ పాయింట్ పూర్తి భద్రతగా ఉండాలని అన్నారు. ప్రతి వసతి గృహంలో దోమల తెరలు అన్ని కిటికీలకు తప్పక ఉండాలని, లేని చోట వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి చేతి పరిశుభ్రత చేసేలా అలవాటు చేయాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు అందించాలని సూచించారు. ప్రథమ చికిత్స కిట్లు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి నెలా మెడికల్ స్క్రీనింగ్ క్రమం తప్పకుండా చేసి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నిరంతర నీటి సరఫరా, పరిశుభ్రత, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా లైటింగ్ ఉండాలన్నారు. నిబంధనల మేరకు మెనూ పాటించాలని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా చాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులచే పనులు చేయించరాదన్నారు. బాలికల వసతి గృహాలలో ప్రహరీ, ఫెన్సింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు ఉండాలన్నారు. ప్లస్ టూ వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు విధిగా పరిస్థితులు గమనించాలన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని వసతి గృహాలలో , కళాశాలల లో ప్రవేశాలు శత శాతం జరగాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల, సాంఘిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, రామనందం, మంగవేణి, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాలల కో- ఆర్డినేటర్లు, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మోడల్ స్కూల్, కె.జి.బి.వి. ల ప్రిన్సిపాల్స్, వసతిగృహ సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

**కలెక్టరేట్లో మట్టి గణపతుల పంపిణీ**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగష్టు 26:-**

అనకాపల్లి జిల్లా కలెక్టరేట్లో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులు, ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ పి.వి.ముంకర, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జారీ: జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, అనకాపల్

## కలెక్టరేట్లో మట్టి గణపతుల పంపిణీ

అనకాపల్లి జిల్లా కలెక్టరేట్లో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులు, ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ పి.వి.ముంకర, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

- ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి
- రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన డి అర్వో వై. సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగష్టు 26:**ఈ వీ ఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ) గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను అనకాపల్లి వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి తనిఖీ చేసిన డిఅర్వో ఈవీఎం గోదాముల వద్ద పరిస్థితులను పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల ఉన్న ఈవిఎం లను, అగ్నిమాపక పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై రాజకీయ పార్టీల నేతలతో డి అర్వో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ ల వారీగా భద్ర పరిచిన ఈవీఎంల స్థితిగతులను డి అర్వో కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, అనకాపల్లి అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాస రావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి గున్న బాబు, బి ఎస్పీ పార్టీ ప్రతినిధులు పి దుర్గ రావు, గంటా సూరిబాబు , ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 26:**పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనీ గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు అన్నారు .

వినాయక చవితి పురస్కరించుకొని బి బి ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 73వ వార్డు పరిధి చిన నడిపూరు, కొత్త కర్ణవాణి పాలెం, గోంతినవాని పాలెం సనత్ నగర్, పైడిమాంబ కాలనీ, సింహగిరి కాలనీలో ప్రజలకు 3 వేల మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణి చేసారు

ఈ సందర్బంగా బాలు నాయుడు మాట్లాడుతూ వినాయక చవితిని మట్టి వినాయక ప్రతిమతోనే జరుపుకోవాలనే సంకల్పంతో గత ఆరు సంవత్సరాలనుండి వార్డులో మట్టి వినాయక ఉచిత పంపిణి కార్యక్రమం చేపడుతున్నామని దానిలో భాగంగా ఈ ఏడు కూడా 73వ వార్డులో ప్లాస్టర్ అఫ్ పారిస్ రహిత వినాయక చవితి లక్ష్యంగా ఇంటింటికి మట్టి వినాయక పంపిణి చేయడం జరిగిందని తెలిపారు ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహలు వల్ల మన చెరువులు, కుంటలు కలుషితం అవుతాయని పర్యావరణ సమాతుల్యం దెబ్బతింటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ పెద్దలు, వార్డు టీడీపీ సీనియర్ నాయకులు, మహిళ కార్యకర్తలు అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కసింకోట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

**రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి: విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్**



**కసింకోట పెనపవర్,ఆగస్టు26:** వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి కసింకోట పోలీస్ స్టేషన్ను సందర్శించి తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా డీఐజీకి ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కసింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు పూలమొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ గారు, పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, దర్యాప్తు విధానాలను పరిశీలించారు.

గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, మత్తు పదార్థాలు వాడేవారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, వారిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు తమ బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు సురక్షితంగా అవగాహన కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి బ్లాక్ స్పాట్స్ను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కఠినంగా అమలు చేయాలని సూచించారు.కేసుల రికవరీ శాతం పెంచాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా చట్టాలపై అవగాహన కల్పించి, ప్రతి మహిళకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.గ్రామస్థాయి వేదికల ద్వారా నేరాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు చేరవేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

నేరాలు నివారించేందుకు మరియు నేరస్తులను గుర్తించేందుకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి అవి ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాలను అరికట్టడంలో కృషి చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను స్వయంగా విని, పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# టీసీఎస్ లో ఏంటీ పరిస్థితి?

**హైదరాబాద్ పెన్ పవర్:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో జరుగుతున్న లేఆఫ్స్‌పై ఉద్యోగుల మధ్య ఆగ్రహం పెరుగుతోంది. ఆటోమేషన్, కొత్త సాంకేతికతలు, క్లయింట్ ప్రెషర్ వంటి కారణాలతో సంస్థ సుమారు 12,000 మంది ఉద్యోగులను తొలగించాలని తీసుకున్న నిర్ణయం పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పటికే పలు నగరాల్లో నిరసనలు, సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు కనిపిస్తున్నాయి.

**14 ఏళ్ల సీనియర్ మేనేజర్‌కు అన్యాయం**

టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయానికి ఒక 14 ఏళ్ల సీనియర్ మేనేజర్ బలయ్యారని ఓ ఉద్యోగి చేసిన రెడ్డిట్ పోస్ట్ సంచలనం సృష్టించింది. ఆ ఉద్యోగి తెలిపిన వివరాల ప్రకారం... అతని మేనేజర్ ఒక అమెరికన్ క్లయింట్ ప్రాజెక్ట్‌లో పనిచేశారు. అందులో భాగంగా, ఐబీఎం పాత సిస్టమ్స్ ఆధారంగా 15 కొత్త అప్లికేషన్లు రూపొందించాల్సి వచ్చింది. అయితే ఆ సిస్టమ్స్‌ను ఆధునీకరించడం సాధ్యం కాకపోవడంతో ప్రాజెక్ట్ అనుకున్న వేగంతో సాగలేదు. ఈ పరిస్థితి యాజమాన్యానికి తెలిసినా, ఒక్క నెలలో 15 అప్లికేషన్లను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టారు. ప్రాజెక్ట్ బిల్లింగ్ సరిగ్గా లేకపోవడంతో యాజమాన్యం ఆ మేనేజర్‌ను "పేలవమైన పనితీరు" పేరుతో టెర్మినేట్ చేసింది. అత్యంత బాధాకరమైన విషయం ఏంటంటే, ఎలాంటి సెవరెన్స్ పే లేకుండానే తక్షణమే రాజీనామా చేయాలని అతనిపై ఒత్తిడి తెచ్చారు.

**"రాజీనామా చేస్తారా? లేక టెర్మినేట్ చేయమంటారా?"**


సాధారణంగా టీసీఎస్‌లో ఉద్యోగులు రాజీనామా చేయాలనుకుంటే 3 నెలల నోటీసు పీరియడ్ ఉంటుంది. కానీ ఆ మేనేజర్‌కు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా, వెంటనే రాజీనామా చేయాలని ఒత్తిడి తీసుకువచ్చారు. "మీరు రాజీనామా చేస్తారా లేక మేమే టెర్మినేట్ చేస్తామా?" అంటూ హెచ్‌ఆర్ బెదిరించిందని ఆ ఉద్యోగి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకసారి కంపెనీ ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేస్తే, మరో ఉద్యోగం పొందడం కష్టమని హెచ్‌ఆర్ బెదిరించిందని, అందుకే ఆయన బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు.

**ఉద్యోగుల్లో పెరుగుతున్న ఆందోళన**

ఈ సంఘటన టీసీఎస్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని, భయాన్ని కలిగించింది. ఒకవైపు కంపెనీ తమ ఉద్యోగులకు భరోసా ఇస్తున్నా, మరోవైపు అనుభవజ్ఞులైన ఉద్యోగులను ఇలా అవమానించడం అన్యాయమని వారు భావిస్తున్నారు. "కంపెనీ లాభాల కోసం మేము బలవంతపు బలులు కావాలా?" అని సోషల్ మీడియాలో చాలామంది ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటనల నేపథ్యంలో టీసీఎస్ యాజమాన్యం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# గుళ్లల్లో కాదు ఆ రాష్ట్రంలోని సీపీఎం ఆఫీసుల్లో లవ్ మ్యారేజీలు చేసుకోవచ్చట

**హైదరాబాద్ పెన్ పవర్:** గుళ్లు.. దేవాలయాలు.. ప్రేమ పెళ్లిళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసులు.. ఆర్యసమాజ్ లు నిలుస్తాయి. అయితే.. ఇందుకు భిన్నంగా తాజాగా ఒక రాజకీయ పార్టీ రోటీన్ కు భిన్నమైన ప్రకటన చేసింది. ప్రేమ పెళ్లిళ్లు చేసుకోవాలని భావిస్తున్నారా? అయితే.. ఎక్కడికో వెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదు.. తమ పార్టీ ఆఫీసులకు వచ్చి లవ్ మ్యారేజీలు చేసుకోవచ్చన్న ప్రకటనతో అందరూ ఆ రాజకీయ పార్టీ వైపు చూసేలా చేశారు. ఇంతకీ ఆ రాజకీయ పార్టీ ఏది? ఏ రాష్ట్రంలో ఆ పార్టీ ఈ తరహా ప్రకటన చేసింది..? దీనికి కారణం ఏమిటి? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది.కమ్యూనిస్టు పార్టీల్లో ఒకటైన సీపీఎం ఈ వినూత్న ప్రకటన చేసింది. రాజకీయాలు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గళం విప్పుతూ.. ప్రభుత్వాలపై పోరు చేసే ఈ పార్టీ.. అందుకు భిన్నంగా ప్రేమ పెళ్లిళ్లను తమ పార్టీ ఆఫీసుల్లో చేసుకోవాలని కోరటం సంచలనంగా మారింది. అయితే.. ఈ ప్రకటన దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాదు. తమిళనాడు పార్టీ రాష్ట్ర శాఖ ఈ ప్రకటన చేసింది. అంటే.. ఇది తమిళనాడుకు మాత్రమే పరిమితం అనుకోవాలి.ఇటీవల కాలంలో పరువు హత్యలు ఎక్కువ కావటంతో ఈ నిర్ణయాన్ని తాము తీసుకున్నట్లుగా తమిళనాడు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం



పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు లేవని.. అందుకే ప్రేమికుల కోసం మార్క్సిస్టు కార్యాలయాలు తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకోవాలని నిర్ణయించుకునే ప్రేమికులకు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న తమ పార్టీ కార్యాలయాల్లో నిక్షేపంగా చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. రాజకీయాలు చేయాల్సిన రాజకీయ పార్టీ ప్రేమికుల పెళ్లిళ్లకు వేదికగా మారటంపై తమిళులు ఎలా రియాక్టు అవుతారో చూడాలి.

# జగన్ మిత్రుడికి జైలు: ఐపీఎస్ సంజయ్ కు రిమాండ్.. ఎవరు ఏం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అంటే ప్రాణం అని పేర్కొని వివాదానికి గురైన సీనియర్ ఐపీఎస్ అధికారి నిడిగట్టు సంజయ్‌కు విజయవాడలోని ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 9వ తేదీ వరకు(14 రోజులు) రిమాండ్ విధిస్తున్నట్టు ఆదేశాల్లో పేర్కొంది. దీంతో పోలీసులు ఆయనను విజయవాడ జైలుకు తరలించనున్నారు.

**ఎవరీయన?**

సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్.. ఏపీలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు.. సీఐడీ డైరెక్టర్ జనరల్‌గా, అదే సమయంలో రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీజీగా వ్యవహరించారు. ఈయన హయాంలోనే అప్పటి ఎంపీ, ప్రస్తుతం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై కేసు పెట్టారు. అప్పటి సీఐడీ అధికారి సునీల్ రఘురామను చిత్రహింసలకు గురిచేశారన్న కేసు కూడా నమోదైంది. ఇదిలావుంటే.. సంజయ్ పై.. నిధుల దుర్వినియోగం కేసు నమోదైంది. ఆయన అగ్నిమాపక శాఖ డీజీగా వ్యవహరించి.. రూ.2 కోట్ల రూపాయలను వృథా చేశారన్నది అభియోగం.

అప్పట్లో అగ్నిమాపక శాఖకు సంబంధించి అధునాత సాంకేతికతపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఓ ప్రైవేటు సంస్థ(స్పుత్నిక్)కు బాధ్యతలు అప్పగించారు. అయితే.. ఈ సంస్థ ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదు. అగ్నిమాపక శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందే ప్రజలకు అవగాహన కల్పించారు. అయినప్పటికీ.. సంబంధిత కంపెనీకి.. అవగాహన కల్పించారన్న కారణంగా .. 1.7 కోట్ల రూపాయలను చెల్లించారు. అదేవిధంగా ఇతర అవసరాలకు మరో 30 లక్షలు ఖర్చు చేశారు. కానీ, క్షేత్రస్థాయిలో ఏమీ కొనలేదు. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు సంజయ్‌పై కేసు నమోదు చేశారు. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం.. ప్రయత్నించారు. హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. అయితే.. ఈ క్రమంలో 79 పేజీల తీర్పు ఇవ్వడం వివాదంగా మారింది. దీనిని సుప్రీంకోర్టులో ఏసీబీ అధికారులు సవాల్ చేయడంతో.. హైకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపి వేసిన సుప్రీంకోర్టు.. సంజయ్‌ను 26వ తేదీ(ఈరోజు)న విచారణ (ట్రయల్) కోర్టులో లొంగిపోవాలని ఆదేశించింది. దీంతో తాజాగా సంజయ్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో లొంగిపోయారు. దీంతో ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు.

## అనంత్ అంబానీ వంతారా కేంద్రంపై సుప్రీంకోర్ట్ విచారణ.. అక్రమంగా బంధిస్తున్నారంటూ!



**హైదరాబాద్ పెన్ పవర్:** తాజాగా సుప్రీంకోర్టు అనంత్ అంబానికి షాక్ ఇచ్చింది.అనంత్ అంబానీకి చెందిన 'వంతారా' జంతు సంరక్షణపై సిట్ విచారణకి ఆదేశించింది. అయితే అనంత్ అంబానీకి చెందిన వంతారా అనే జంతు సంరక్షణ కేంద్రంలో ఏనుగులతో సహా కొన్ని జంతువులు అక్రమంగా తరలించబడ్డాయని, విదేశాల నుండి జంతువులను దిగుమతి చేసుకున్నారని, విదేశాల నుండి ఎగుమతి చేసుకునే జంతువుల విషయంలో చట్టాన్ని ఉల్లంఘించారు అంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలు మెయిన్ మీడియాలో, సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించడంతో తాజాగా సుప్రీంకోర్టు వంతారాపై సిట్ విచారణకు ఆదేశించింది. గుజరాత్ లోని జామ్ నగర్ లో అనంత్ అంబానీకి చెందిన వంతారా అనే అతిపెద్ద జంతు సంరక్షణ కేంద్రం ఉంటుంది. ఇందులో ఉండే ఎన్నో జంతువులకి పునరావాసం కల్పించడమే కాకుండా సంరక్షిస్తారు. కానీ అలాంటి వంతారా పై తాజాగా సుప్రీంకోర్టులో కేసు వేశారు. చట్టాలను ఉల్లంఘించి విదేశాల నుండి ఏనుగులను దిగుమతి చేసుకుంటున్నారనే ఆరోపణలతో సుప్రీంకోర్టు విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు అనంత్ అంబానీ వంతారాకి షాక్ ఇచ్చింది. విషయంలోకి వెళ్తే.. భారతదేశంలో జంతువులను ఎగుమతి, దిగుమతి చేసుకోవడం అనేది చట్టాన్ని ఉల్లంఘించినట్లే.. ముఖ్యంగా ఏనుగులు వంటి వాటిని దిగుమతి చేసుకోవడం చట్టాన్ని ఉల్లంఘించినట్లే అవుతుంది. అయితే అనంత్ అంబానీ వంతారా పై వస్తున్న ఆరోపణలలో ఉన్న నిజాలు ఏంటి అని తెలుసుకోవడానికి నిజ నిర్ధారణ విచారణ కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. వంతారాలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై జస్టిస్ పంకజ్ మిథల్, పిబి వరలేల,న్యాయమూర్తి చలమేశ్వర్ నేతృత్వంలో సుప్రీంకోర్టు విచారణ జరిపి వంతారాపై నలుగురు సభ్యుల సిట్ విచారణకు ఏర్పాటు చేసింది. ఈ నలుగురు సభ్యులతో కూడిన సిట్ బృందంలో ముంబై మాజీ పోలీస్ కమిషనర్ హేమంత్ నగ్రాలే, జస్టిస్ చలమేశ్వర్, మాజీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి అనీష్ గుప్తా,రిటైర్డ్ జస్టిస్ రాఘవేంద్ర చౌహన్ లు ఉన్నారు. భారతదేశంలో జంతువుల ఎగుమతి,దిగుమతి అనేది చట్ట విరుద్ధంగా నేరం..అలాగే చట్టాలను ఉల్లంఘించడమే. కావున వంతారాలోని జంతువుల విషయంలో నిజంగానే అక్రమాలు జరిగాయా.. వంతారా అనుసరిస్తున్న విధివిధానాలు ఏంటి అనే విషయాలను పూర్తిగా తెలుసుకొని, దర్యాప్తు జరిపి పూర్తి నివేదికను సుప్రీంకోర్టుకి సమర్పించాలంటూ సిట్ బృందానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే వంతారాలో జరిగే వాస్తవిక పరిస్థితులు ఏంటి అనేది తెలుసుకుంటే మరొకసారి ఇలాంటి ఆరోపణలు రావు అనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది.మరి సిట్ విచారణలో వంతారా గురించి ఎలాంటి విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# టీడీఆర్ బాండ్ల కుంభకోణం.. ఏపీలో మరో దుమారం!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి టీడీఆర్ ( %ణ=% - ట్రాన్స్ ఫరబల్ డెవలప్ మెంట్ రైట్స్) బాండ్ల కుంభకోణం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ సీనియర్ నేత, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తాజాగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిణిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఒక వీడియోను విడుదల చేయడం సంచలనం కలిగించింది. ఈ కుంభకోణానికి ఆ అధికారిణియే ప్రధాన కారణమని, ఆమె అవినీతిలో 'అనకొండ'లా వ్యవహరించారని భూమన తీవ్ర విమర్శలు గుప్పించారు.

**భూమన ఆరోపణల సారాంశం**

భూమన కరుణాకర్‌రెడ్డి తన వీడియోలో మాట్లాడుతూ ఆ ఐఏఎస్ అధికారిణికి ఎటువంటి నైతిక విలువలు లేవని, ఆమె కేవలం డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. మంత్రులను కూడా పూచికపుల్లలా చూసేవారని, సొంత శాఖ మంత్రులను సైతం లెక్కచేయలేదని తెలిపారు. కింది స్థాయి అధికారులను తాటకిలా భయపెట్టి తన పనులు చేయించుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో ఆమె ప్రవర్తన రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిందని భూమన ఆరోపించారు

**కుంభకోణం నేపథ్యం - అక్రమాలు**

తిరుపతి మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా టీడీఆర్ బాండ్ల జారీలో జరిగిన అవకతవకలు గతంలోనే రాజకీయ వర్గాలలో చర్చకు వచ్చాయి. అయితే, భూమన తాజాగా ఈ అంశాలను మళ్లీ ప్రస్తావించి, ఒక సీనియర్ అధికారిణిపై నేరుగా ఆరోపణలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కుంభకోణంలో జరిగిన ప్రధాన అక్రమాలు చూస్తే.. అసలైన భూ యజమానులకు కాకుండా, నకిలీ జీపీఏల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేసి, అక్రమంగా టీడీఆర్ బాండ్లను జారీ చేశారనేది ఒక ప్రధాన ఆరోపణ. దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని భూమన ఆరోపించారు. టీడీఆర్ బాండ్ల విలువను నిర్ధారించే క్రమంలో భారీ అక్రమాలు జరిగాయి. నగర పరిధిలోని వాణిజ్య భూములకు ఉండే అధిక ధరలను గ్రామీణ ప్రాంతాల భూములకు కూడా అక్రమంగా వర్తింపజేశారని ఆరోపించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లింది. తిరుపతిలో 18 రోడ్ల విస్తరణ కోసం మొత్తం 375 టీడీఆర్ బాండ్లు జారీ అయ్యాయి. అయితే, వాటిలో సగానికి పైగా అనుమానాస్పదంగా ఉన్నాయని, ఈ కుంభకోణం వల్ల వేల కోట్ల రూపాయల విలువైన బాండ్లు అక్రమంగా జారీ అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి.

**రాజకీయ వర్గాలలో చర్చ**

భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలతో టీడీఆర్ బాండ్ల వ్యవహారం మరోసారి రాజకీయ వర్గాలలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కుంభకోణంలో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం జరిగిందని, కొందరు వ్యక్తులు అక్రమంగా లాభపడ్డారని సమాచారం. భూమన ఆరోపణలపై అధికార ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది? ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారిణి నుండి ఏమైనా వివరణ వస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ అంశంపై భవిష్యత్తులో మరిన్ని రాజకీయ ప్రకంపనలు సృష్టించే అవకాశం ఉంది.

# భార్య శవాన్ని ముక్కలు చేసిన భర్త చేసిన అరాచకాలివీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక అత్యంత క్రూరమైన ఘటన సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. భార్యపై అనుమానం, పరువు తీసిందనే కక్షతో మహేందర్‌రెడ్డి అనే వ్యక్తి తన భార్య స్వాతిని దారుణంగా హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలు చేసి నదిలో పడేశాడు. ప్రేమ వివాహం చేసుకున్న జంట మధ్య అనుమానం ఎలా ఇంతటి దారుణానికి దారితీసిందో ఈ ఘటన వెల్లడిస్తుంది.

**అనుమానం పెరిగి... గొడవలు శిఖరం చేరి**

మహేందర్‌రెడ్డి, స్వాతి ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి అయిన నాటి నుంచే మహేందర్‌కి భార్యపై అనుమానం పెరిగింది. ఈ అనుమానం కారణంగా ఇద్దరి మధ్య నిత్యం గొడవలు జరిగేవి. ఒకసారి గర్భవతి అయిన స్వాతి మొదటి సారి అబార్షన్‌కు గురైనప్పుడు ఈ అనుమానం మరింత ముదిరింది. ఈ విషయంపై తీవ్రమైన గొడవ జరిగి కేసు కూడా నమోదైంది. తర్వాత రాజీ కుదిరినా, మహేందర్ మనసులో అనుమానాలు చల్లారలేదు. స్వాతి కాల్‌సెంటర్‌లో ఉద్యోగం చేస్తుండగా, అది మాన్పించేలా ఒత్తిడి తెచ్చాడు. పదేపదే జరిగే గొడవలతో విసిగిపోయిన స్వాతి పెద్దల సమక్షంలో పంచాయతీలు పెట్టించేది.

**మానవత్వం మరిచి.. క్రూరంగా హత్య**

ఆగస్టు 27న వైద్య పరీక్షల కోసం పుట్టింటికి వెళ్తానని స్వాతి చెప్పడంతో మహేందర్‌లో అనుమానం మరింత పెరిగింది. ఇదే విషయంపై గొడవ పడిన తర్వాత మహేందర్ స్వాతిని హత్య చేశాడు. అనంతరం భయంకరమైన రీతిలో ఒక హ్యాక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా చేశాడు. శరీర భాగాలను పెద్ద నల్ల కవర్లలో వేర్వేరుగా ప్యాక్ చేశాడు. హత్య తర్వాత ఆ మృతదేహ భాగాలను తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. కాళ్లను యూరియా బస్తాలో పెట్టి, రాయికి కట్టి నదిలో వేయగా, తలను ఒక కాలేజీ బ్యాగులో వేసి తాడుతో కట్టి పడేశాడు. మొండెం మాత్రం ఇంట్లో వదిలిపెట్టాడు.

**నేరం తర్వాత నిస్సంకోచంగా**


భార్యను చంపిన కొన్ని క్షణాల తర్వాత మహేందర్ వ్యవహరించిన తీరు అతని కర్కశత్వాన్ని చూపిస్తుంది. హత్య తర్వాత పాన్‌షాప్ దగ్గర ఆగి సిగరెట్ తాగడం, ఆ తర్వాత తన సోదరికి ఫోన్ చేసి "స్వాతి గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది" అని అబద్ధం చెప్పడం చూస్తే అతను ఎంత నిస్సంకోచంగా ఉన్నాడో అర్థమవుతుంది. పోలీసులు విచారణలో భాగంగా ప్రతాపసింగారం దగ్గర మూసీ నదిలో డీఆర్ఎఫ్ బృందాలతో మృతదేహ భాగాల కోసం వెతికారు. కొన్ని శరీర భాగాలను కనుగొన్న తర్వాత స్వాతి మొండేన్ని పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల ప్రశ్నలకు తట్టుకోలేకపోయిన మహేందర్‌రెడ్డి చివరకు నేరాన్ని అంగీకరించాడు.

**కుటుంబ సభ్యుల ఆందోళన**

ఈ ఘటన తర్వాత స్వాతి స్వగ్రామం కామారెడ్డిగూడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. "అంత్యక్రియలు అత్తింటివారే చేయాలి" అని డిమాండ్ చేశారు. అయితే, మహేందర్‌రెడ్డి తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లిపోవడంతో స్వాతి తండ్రి రాములు సమాజ పెద్దల సలహాతో అంత్యక్రియలు నిర్వహించారు.


ఈ దారుణమైన ఘటన భార్యాభర్తల మధ్య అనుమానం ఎంతటి భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందో మరోసారి రుజువు చేసింది. ప్రేమపెళ్లి చేసుకున్న భార్యను మహేందర్‌రెడ్డి అత్యంత క్రూరంగా ముక్కలు చేయడం సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.


# ప్రధాని మోదీ చేతుల మీదుగా మారుతీ సుజుకీ ఈవీ కార్ ఆరంభం.. అదే లక్ష్యం!




**హైదరాబాద్ పెన్ పవర్:** మార్కెట్లోకి కొత్త కొత్త కార్లు వస్తున్నాయి. టెక్నాలజీ పెరగడంతో ఎన్నో కొత్త ఫీచర్లతో ఉండే కార్లు వస్తున్నాయి. కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు అయితే మరికొన్ని పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే తాజాగా నరేంద్ర మోడీ మారుతి సుజుకీ ఈ విటారా అనే ఎలక్ట్రిక్ కార్ ని తొలిసారి ప్రారంభించారు. ఈ మారుతి సుజుకీ ఈవి కార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఎన్నో ఆసక్తికర విషయాలు మాట్లాడారు. తాజాగా గుజరాత్ లోని హన్సల్ పూర్ లో జరిగిన సుజుకి మోటర్ ప్లాంట్ లో మారుతి సుజుకి ఈ విటారా అనే కారు , హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే మొదటి ప్లాంట్ ను జెండా ఊపి ప్రారంభించారు.అయితే ఎలక్ట్రిక్ కార్ కి సంబంధించి మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో ఇంట్రెస్టింగ్ ట్వీట్ కూడా పెట్టారు. "భారతదేశం స్వావలంబన చేస్తున్న అన్వేషణలో ఇది ఒక ప్రత్యేకమైన రోజు" అంటూ చెప్పుకొచ్చారు. అలాగే మారుతి సుజుకి ఈవీ కార్లను ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలకు ఎగుమతి చేయాలి అని చెబుతూ ఎలక్ట్రిక్ కారుకి జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఈ విటారా మొదటి ఎలక్ట్రిక్ కార్ యూకే కి ఎగుమతి చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా మొదటిసారి ఈ విటారా లను యూరప్ లో గత సంవత్సరం చివర్లో ప్రవేశపెట్టారు.అలాగే భారతదేశంలో జరిగిన భారత్ మొబిలిటీ షో 2025 లో దీన్ని ప్రదర్శించారు. ఈ మారుతి సుజుకి ఈ విటారా కారు టయోటా సహకారంతో రూపొందించబడిన 40 %ట్రా% డెడికేటెడ్ ఈవీ ఫ్లాట్ ఫామ్ పై నిర్మించబడింది. అలాగే ఈ విటారా కారులో రెండు రకాల బ్యాటరీ సదుపాయాలు ఉన్నాయి.ఒకటి 49%ెవౌప్ట్ర% కాగా.. మరొకటి 61%ెవౌప్ట్ర%.ఈ రెండు బ్యాటరీలలో 49 %ెవౌప్ట్ర% తో వచ్చే కారు 189 %చీఎ% టార్క్ ని విడుదల చేయగా..144 హెచ్పీ శక్తిని కలిగి ఉంది. అలాగే 61 %ెవౌప్ట్ర% బ్యాటరీతో వచ్చే కారులో 189 ఎన్ఎం టార్క్, 174 బిహెచ్పిని విడుదల చేస్తుంది.అలాగే ఈ కారులో ఉన్న అతిపెద్ద బ్యాటరీ 500 కిలోమీటర్లకు పైగా వెళ్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొన్నారు.ఇక మారుతి సుజుకీ కంపెనీ జనవరిలో ఈ విటారా ఎలక్ట్రిక్ కారుని ఆవిష్కరించింది. అంతేకాకుండా ఈ ఈవీ కార్ ని 100 దేశాలకు ఎగుమతి చేయాలన్నదే ఈ కంపెనీ లక్ష్యం. ఇండియాలో మారుతి సుజుకి కంపెనీ ఈ ఈ – విటారా ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడం కోసం రూ.2100 కోట్లు ఖర్చు చేసినట్టు ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాచి టకేయుచి తెలిపారు. అలాగే ఈ కార్ల కోసం తొలి దశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాల్ని కూడా కల్పించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ విటారా ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేసే వారికి స్పెషల్ గా ఇన్స్టాలేషన్ సపోర్ట్, స్మార్ట్ హోమ్ చార్జర్ లు కూడా అందిస్తున్నారు.

# సహస్ర హత్య కేసు : బాలుడి ఫోన్ చూసి షాకైన పోలీసులు







**హైదరాబాద్ పెన్ పవర్:** హృదయం కలచివేసే కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పదేళ్ల బాలుడు కావడం సమాజాన్ని మరింత కలవరపెడుతోంది. చిన్న వయసులోనే ఒక పిల్లవాడు ఇంత దారుణానికి ఎందుకు పాల్పడ్డాడు, దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు బయటపడుతుండడం సంచలనమవుతోంది.

**ఇంటి వాతావరణం.. మానసిక ఒత్తిడి**

సాధారణంగా పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచం నుండే నేర్చుకుంటారు. కానీ ఈ కేసులో బాలుడి జీవితం బాల్యం నుంచే విషాదంతో నిండిపోయింది. ప్రకాశం జిల్లాకు చెందిన ఈ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. బాలుడి తండ్రికి మద్యపానం అలవాటు ఉండడం, ఇంట్లో తరచూ గొడవలు జరగడం వల్ల అతడి మానసిక ఆరోగ్యం దెబ్బతింది. కుటుంబంలో సురక్షితమైన వాతావరణం, ప్రేమ, ఆప్యాయతలు లభించనప్పుడు పిల్లలు బయటి ప్రపంచంలో ఆశ్రయం వెతుక్కుంటారు.

అంతేకాకుండా బాలుడు బలహీనంగా ఉండడం వల్ల తోటి పిల్లల ఎగతాళికి గురయ్యాడని పోలీసులు తెలిపారు. ఇది అతడిలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, లోలోపల ఒక రకమైన అసహనాన్ని, కోపాన్ని పెంచింది. ఈ పరిస్థితుల్లో అతడికి యూట్యూబ్, వెబ్ సిరీస్‌లు కొత్త ప్రపంచంలా అనిపించాయి. అక్కడ అతడు తన ఊహాలోకంలో బలంగా, ధైర్యంగా ఉండే పాత్రలను సృష్టించుకున్నాడు.

**డిజిటల్ ప్రపంచం: ప్రమాదకరమైన ప్రభావం**

సహస్ర హత్య కేసులో వెలుగులోకి వచ్చిన అత్యంత ఆందోళనకరమైన విషయం బాలుడి ఫోన్లో ఉన్న కంటెంట్. పోలీసులు అతడి ఫోన్‌ను పరిశీలించగా నేరాలకు సంబంధించిన వీడియోలు, నేరం చేసి ఎలా తప్పించుకోవచ్చో చెప్పే యూటెక్స్ట్ , వెబ్ సిరీస్ సన్నివేశాలు ఉన్నాయి. ఒక చిన్న పిల్లవాడికి ఇవన్నీ ఎలా తెలిసాయి, ఎందుకు చూశాడు? అనే ప్రశ్నలకు సమాధానం అతని మానసిక స్థితిలో ఉంది.

అతడు తనను తాను ఒక "క్రిమినల్ వరల్డ్"లో ఊహించుకున్నాడని పోలీసులు తెలిపారు. తన బలహీనతలను కప్పిపుచ్చుకోవడానికి, తోటివారి ముందు తాను భయంకరమైనవాడినని నిరూపించుకోవడానికి ఇటువంటి కంటెంట్‌ను చూశాడు. అంతటితో ఆగకుండా తన ఆలోచనలను ఒక లేఖలో కూడా రాశాడు. అందులో దొంగతనం చేసే విధానం, కత్తితో బెదిరించడం, అవసరమైతే గ్యాస్ లీక్ చేసి పేల్చేయడం వంటి ప్రణాళికలు ఉన్నాయి. ఇది అతడి ఊహాలోకం ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టం చేస్తోంది.

**హత్య వెనుక ఉద్దేశం: బెదిరించడమా? లేక చంపడమా?**

బాలిక తల్లిదండ్రులు ఇది ఉద్దేశపూర్వక హత్యేనని వాదిస్తున్నప్పటికీ, పోలీసుల ప్రాథమిక విచారణ మరో కోణాన్ని చూపిస్తోంది. "చంపాలనే ఉద్దేశం కాకుండా బెదిరించాలనే ఉద్దేశం ఉండొచ్చు" అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే హత్య జరిగిన తర్వాత బాలుడు కత్తిని శుభ్రం చేయడం, దుస్తులను వాషింగ్ మెషీన్‌లో వేసి సాక్ష్యాలను తొలగించడానికి ప్రయత్నించడం అతడి చాకచక్యాన్ని, నేరాలకు సంబంధించిన అవగాహనను సూచిస్తుంది. ఈ చర్యలన్నీ అతడు వెబ్ సిరీస్‌లు, సినిమాలు చూసి నేర్చుకున్నవేనని పోలీసులు భావిస్తున్నారు. ఎఫ్ఎస్ఎల్ పరీక్షల్లో రక్తపు ఆనవాళ్లు బయటపడటంతో బాలుడే నేరానికి పాల్పడ్డాడని నిర్ధారించారు.

**సమాజం ఏం నేర్చుకోవాలి?**

ఈ సంఘటన ఒక వ్యక్తిగత కుటుంబ సమస్య మాత్రమే కాదు, ఇది సమాజం మొత్తం ఆలోచించాల్సిన విషయం. పిల్లలు ఆన్‌లైన్‌లో ఏ కంటెంట్ చూస్తున్నారు, వారు ఎలాంటి ప్రభావాలకు గురవుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అంతేకాకుండా ఇంటర్నెట్ , డిజిటల్ కంటెంట్‌పై సరైన పర్యవేక్షణ ఉండాలి.

ఒక పిల్లవాడు పదేళ్ల వయసులోనే ఒక "క్రిమినల్ వరల్డ్" సృష్టించుకోవడం సమాజంలో పెరిగిపోతున్న హింసాత్మక కంటెంట్ ప్రభావానికి నిదర్శనం. ఈ సంఘటన భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, పిల్లల మానసిక ఆరోగ్యానికి, కుటుంబ వాతావరణానికి, ఆన్‌లైన్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మనందరికీ ఒక హెచ్చరిక.

# వద్దంటే రుద్దుతున్నారు.. ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో అంతే.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల్లో నాయకులకు ఇచ్చిన పదవుల వ్యవహారం ఇబ్బందిగా మారింది. అధికార టీడీపీలో విపక్ష వైసిపి లో కూడా గత ఎన్నికల తర్వాత క్షేత్రస్థాయిలో నాయకులకు పదవులు అప్పగించారు. వీరంతా పార్టీని డెవలప్ చేస్తారని, ప్రజల్లోకి వెళ్లి పార్టీ తరఫున పని చేస్తారని అధినాయకులు భావించారు. అయితే, వారు అనుకున్న విధంగా అయితే క్షేత్రస్థాయిలో నాయకులు పనిచేయడం లేదనేది స్పష్టంగా తెలుస్తోంది. టిడిపిని తీసుకుంటే కార్పొరేషన్ పదవులు సహా నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తున్నారు.

ఇప్పటికే చాలా పదవులు భర్తీ చేశారు. మరి వీరంతా ఎక్కడున్నారు.. ఏం చేస్తున్నారు.. అనే విషయం గమనిస్తే చాలామంది అసంతృప్తితో రగిలిపోతున్నారు. తమకు, తమ స్థాయికి తగిన విధంగా పదవులు దక్కలేదని మెజారిటీ నాయకుల అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విషయాన్ని పైకి చెప్పలేక మనసులో దాచుకోలేక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో కూడా తాము సిఫారసు చేసిన వారికి పథకాలు అందడం లేదని, తమ మాటకు తమ సిఫారసులకు కూడా జిల్లా స్థాయి అధికారులు కానీ ఎమ్మెల్యేలు ఎంపీలు గాని ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని నేతలు గగ్గోలు పెడుతున్నారు.ఇది పార్టీలో అంతర్గతంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉదాహరణకు పార్టీ రాష్ట్ర స్థాయి నాయకత్వంలో కీలక ప్లేసులో ఉన్న ఓ నేత సుమారు పదిమందికి తల్లికి వందనం పథకం కింద సిఫారసు చేశారు. ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడా సొమ్ములు పడలేదు. కనీసం పరిశీలనకు కూడా నోచుకోలేదు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మాజీ మంత్రి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఒక నేత అన్నదాత సుఖీభవ కింద తన నియోజకవర్గంలోని 9 మందికి సిఫారసు చేశారు. వారికి కూడా ఇంతవరకు నిధులు పడలేదు. ఎమ్మెల్యే స్థాయిలోనే ఉన్న వారికి కూడా ఇలా జరుగుతుంటే ఇక తమ పరిస్థితి ఏంటి అని నామినేటెడ్ పదవులు తీసుకున్నవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు తమ స్థాయికి తగిన విధంగా పదవులు లేవని, సుదీర్ఘ కాలంగా పార్టీలో సేవలు అందిస్తున్నామని తమను సరైన విధంగా గుర్తించలేకపోతున్నారన్నది మరికొందరి బాధగా ఉంది. ఇది పార్టీ కార్యక్రమాల పైన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇక, వైసిపిలో జిల్లా స్థాయి ఇన్చార్జిలను, నియోజకవర్గం ఇంచార్జ్‌లను ఆ పార్టీ అధినేత జగన్ ప్రకటించి నెలలు గడిచిపోయాయి. కానీ ఇప్పటివరకు జిల్లా స్థాయిలో గాని నియోజకవర్గ స్థాయిలో గాని పట్టుమని పదిమంది కూడా స్పందించలేదు.నియోజకవర్గంలో పర్యటించడం లేదు. పార్టీని డెవలప్ చేయడం లేదు. ఈ పరిణామాలను గమనిస్తే తమ స్థాయికి తమ ప్రాంతానికి సంబంధం లేకుండా పదవులను కట్టబెట్టారన్న ఆవేదన వైసీపీలో కూడా కనిపిస్తోంది. దీనిని సరిచేయాలనేది ఆ నాయకులు కోరుతున్న మాట. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంతకుమించి చేయలేమన్నది టిడిపి ఇటు వైసిపి రెండు చెబుతున్నాయి. ఇదే కొనసాగితే పదవులు ఇచ్చిన ప్రయోజనం ఎంతవరకు ఉంటుందనేది, పార్టీలకు ఏ మేరకు మేలు జరుగుతుందనేది ఆలోచన చేయాల్సిన అవసరం కనిపిస్తుంది.

# ఇంకో 6 నెలలే ట్రంప్ ఆరోగ్యం షాకింగ్ నిజం వెలుగులోకి..



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారి ఊహాగానాలు చెలరేగుతున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక టిక్‌టాక్ వీడియోలో ట్రంప్ కేవలం ఆరు నుండి ఎనిమిది నెలలే బతుకుతారనే వాదన వినిపిస్తోంది. ఎపిస్టెమిక్ క్రైసిస్ అనే ఖాతాలో పోస్ట్ అయిన ఈ వీడియోలో, తనను డాక్టరేట్ పొందిన హోమ్ హెల్త్ ఫిజికల్ థెరపిస్ట్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి, ట్రంప్‌కి కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ (హృద్రోగ సమస్య), క్రానిక్ కిడ్నీ వ్యాధి ఉన్నాయని పేర్కొన్నాడు.

ఆ వ్యక్తి మాట్లాడుతూ "ట్రంప్ పాదాలు, చీలమండలలో వాపు దీనికి సంకేతం. వాపు పెరుగుతున్నందునే ఆయన ఎక్కువగా సభల్లో డెస్క్ వెనుక కూర్చుంటున్నారు. ఈ సంకేతాలు చూస్తుంటే ఆయన ఇంకో ఆరు నుండి ఎనిమిది నెలలు మాత్రమే జీవించే అవకాశం ఉంది" అని అన్నాడు.ఇక, ఇటీవల దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో సమావేశమైనప్పుడు ట్రంప్ చేతులపై గాయాలున్న ఫోటోలు బయటకు రావడం, ఆయన ఆరోగ్యం మీద అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. గతంలో ఈ గాయాలను మేకప్‌తో దాచారని కూడా సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.అయితే, ఈ ఊహాగానాలన్నింటిని వైట్ హౌస్ ఖండించింది. "అధ్యక్షుడు ట్రంప్ ప్రజల మనిషి. ఆయన ప్రతిరోజూ వేలాది మందిని కలుస్తున్నారు, వారితో కరచాలనం చేస్తున్నారు. ఆయన నిబద్ధత, శక్తి ప్రతి రోజు రుజువవుతోంది. ఇలాంటి వదంతులు పూర్తిగా అబద్ధం" అని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టం చేశారు.మొత్తానికి, సోషల్ మీడియాలో ట్రంప్ ఆరోగ్యంపై వినిపిస్తున్న వాదనలకు అధికారికంగా ఎలాంటి ఆధారం లేదు. వైట్ హౌస్ మాత్రం వాటిని కట్టుకథలేనని తేల్చిచెప్పింది.

# బ్యాంకులు ప్రజల కోసమా.. మీ కోసమా? : చంద్రబాబు ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో బ్యాంకులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం బ్యాంకులు ఏర్పాటు చేశారా? లేక.. మీ వ్యక్తిగత లాభాలు పెంచుకునేందుకు ఏర్పాటు చేశారా? అని నిలదీశారు. తాజాగా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు అనుకూలమైన విధానాలు తీసుకురావాలని తాను గతంలో అనేక సార్లు సూచించానని.. అయినా.. బ్యాంకర్లు నిబంధనల పేరుతో ప్రజలను ఇరకాటంలోకి నెడుతున్నాయని విమర్శించారు. నిబంధనలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని, కానీ, వారిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదని వ్యాఖ్యానించారు."ప్రపంచం మారుతోంది. ప్రజలు మారుతున్నారు. కానీ, నిబంధనల పేరుతో మీరే(బ్యాంకులు) మారడం లేదు. ఇది సరికాదు. కాలానికి అనుగుణంగా మీరు మారాల్సిన అవసరం ఉంది." అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు కూడా అనుకూలంగా ఉండే విధానాలు అమలు చేస్తేనే బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగంకాలం గడిచిపోయిందన్న సీఎం చంద్రబాబు.. రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకు ఇవ్వలేక పోయారని బ్యాంకర్లను నిలదీశారు.అంతా అయిపోయిన తర్వాత.. రుణాలు ఇచ్చినా.. రైతులకు ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలన్న స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోందని.. దీనికి బ్యాంకర్ల సహకారం కోరుతున్నామని.. కానీ, ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. 175 నియోజకవర్గాల్లో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి నిర్ణయించామని.. దీనికి కూడా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. %--%మీ స్పందన సరిగా లేకపోతే.. ప్రభుత్వం నుంచి కూడా అలానే స్పందన ఉంటుంది.%--% అని చంద్రబాబు తొలిసారి హెచ్చరించారు.

**నియంత్రణ ఎవరికి?**

బ్యాంకులు వివిధ రూపాల్లో నియంత్రణ విధిస్తున్నాయని.. చిన్న మొత్తం అప్పునకే ప్రజలను బ్యాంకుల చుట్టూ పత్రాల కోసం తిప్పుతున్నారని అన్నారు. ఇలాంటి నియంత్రణలు ఎందుకని ప్రశ్నించారు. ప్రజలను నియంత్రించడం వల్ల బ్యాంకులు పుంజుకుంటాయా? అని ప్రశ్నించారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాల్సిన బ్యాంకులే ఇంకా నిబంధన చట్రం నుంచి బయటకు రాలేక పోతున్నాయన్నారు. బ్యాంకులు తమ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## 2011 వరల్డ్ కప్ ఫైనల్‌లో యువరాజ్ కంటే ముందుగా ధోనీ బ్యాటింగ్.. కారణాలు చెప్పిన సచిన్





**హైదరాబాద్ పెన్ పవర్:** 2011 ప్రపంచ కప్ ఫైనల్ అందరికీ గుర్తుండే ఉంటుంది. 2011, ఏప్రిల్ 2న వాంఖడే వేదికగా శ్రీలంకతో జరిగిన ఫైనల్ పోరులో ధోని సేన 6 వికెట్ల తేడాతో విజయం సాధించి రెండోసారి వన్డే ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కు అది ఎప్పటికీ మర్చిపోలేని మ్యాచ్. ముఖ్యంగా ఈ మ్యాచ్ లో ధోని కొట్టిన విన్నింగ్ షాట్ ఇప్పటికీ అభిమానుల కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. టోర్నీ మొత్తం విఫలమైన ధోనీ ఫైనల్లో మాత్రం చెలరేగి ఆడాడు. జట్టు క్లిష్ట పరిస్థుల్లో ఉన్నప్పుడు వచ్చి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. శ్రీలంకతో జరిగిన ఫైనల్లో సగటు క్రికెట్ అభిమానికి ఒక ఆలోచన మైండ్ లో ఉంటూనే ఉంటుంది. 2011 లో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ ను గమనిస్తే యువరాజ్ సింగ్ తర్వాత ధోనీ బ్యాటింగ్ కు దిగేవాడు. ఫైనల్ ముందు వరకు ఎలాంటి మార్పు జరగలేదు. అయితే ఫైనల్లో మాత్రం మూడో వికెట్ పడిన తర్వాత ఐదో స్థానంలో బ్యాటింగ్ కు రావాల్సిన యువరాజ్ స్థానంలో కెప్టెన్ ధోనీ బరిలోకి దిగాడు. అప్పటివరకు బ్యాటింగ్ లో ఫామ్ లో లేని ధోనీ.. యువీ కంటే ముందుగా రావడం చూసి స్టేడియంలో ఫ్యాన్స్ ఆశ్చర్యానికి గురయ్యారు. దీని వెనుక అసలు కారణం టీమిండియా దిగ్గజం సచిన్ చెప్పుకొచ్చాడు.

సచిన్ మాట్లాడుతూ యువరాజ్ కంటే ధోనీ ముందుగా రావడానికి రెండు కారణాలను వివరించాడు. " రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి లెఫ్ట్-రైట్ కాంబినేషన్. లంక జట్టులో ఇద్దరు ఆఫ్-స్పిన్నర్లు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అలాగే ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మురళీధరన్ ఆడాడు. 2011 వరల్డ్ కప్ ముందువరకు మురళీ బౌలింగ్ ను నెట్స్ లో ధోనీ మూడు సీజన్ ల పాటు ఆడాడు". అని టెండూల్కర్ చెప్పుకొచ్చాడు. టీమిండియా స్కోర్ 114 పరుగుల వద్ద కోహ్లీ ఔటైనప్పుడు ధోనీ క్రీజ్ లోకి వచ్చాడు. గంభీర్ తో కలిసి 109 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి వరల్డ్ కప్ ను అందించాడు.

1983 తర్వాత భారత జట్టు గెలిచిన రెండో వన్డే ప్రపంచ కప్.. 2011. ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి ధోని సేన 2011 వన్డే ప్రపంచకప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మెన్ ఇన్ బ్లూ 48.2 ఓవర్లలో దానిని ఛేదించింది. గౌతమ్ గంభీర్ (97), ఎంఎస్ ధోని (91ఠి) స్టార్ పెర్ఫార్మర్లు కాగా, విరాట్ కోహ్లి (35), యువరాజ్ సింగ్ (21ఠి) భారత్ పరుగుల వేటలో సహకారం అందించారు.

# ఆసియా కప్‌లో భారత్‌పై రెండు మ్యాచులు మేమే గెలుస్తం: పాక్ బౌలర్ హారిస్ రవూఫ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ ప్రారంభానికి ముందే భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇండియాను చిత్తుగా ఓడిస్తామంటూ పాక్ ఆటగాళ్లు, మాజీలు ప్రగల్భాలు పలుకుతున్నారు. తాజాగా పాక్ సీనియర్ బౌలర్ హారిస్ రవూఫ్ కూడా ఇవే తరహా వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్‌లో భారత్‌తో జరిగే రెండు మ్యాచులు మేమే గెలుస్తామని బీరాలు పలికాడు. ఆసియా కప్?లో భారత్, పాక్ మ్యాచ్ గురించి ఓ అభిమాని అడిగిన ప్రశ్నలకు రవూఫ్ బదులిస్తూ.. 'ఇండియాతో జరిగే రెండు మ్యాచ్‌లు మేమే గెలుస్తాం.. దేవుడి ఆశీర్వాదం మాపై ఉంది' అన్నాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. హారిస్ రవూఫ్ అతివిశ్వాసంపై నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. "మీరు గెలిచేది లేదు.. సచ్చేది లేదు.. అన్ని ఉద్దేర మాటలే" అంటూ ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ రవూఫ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తున్నారు. పాకిస్థాన్ ఆసియా కప్ జట్టులో హారిస్ రవూఫ్ ఎంపికైన విషయం తెలిసిందే. 2025, సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు దుబాయ్, అబుదాబి వేదికగా ఆసియా కప్-2025 జరగనుంది. ఈ సారి టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఈ కాంటినెంటల్ టోర్నీలో పాకిస్తాన్, ఇండియా, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ ఏలో తలపడనున్నాయి. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు ఇండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి. సమీకరణలన్నీ అనుకున్నట్లుగా జరిగితే సూపర్?4 స్టేజ్‌లో ఒకసారి, ఫైనల్ పోరులో మరోసారి ఇండియా, పాకిస్థాన్ జట్లు తలపడే అవకాశం ఉంది.

క్రికెట్‌లో ఇండియా, పాక్ మ్యాచ్?కు ఉండే క్రేజ్ వేరే. దాయాదుల పోరు కోసం ఇరుదేశాల క్రికెట్ ఫ్యాన్సే కాకుండా యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తారు. అయితే, ఆసియా కప్?లో భారత్ పాక్ ఆడనున్న మ్యాచ్?లపై సంధిగ్ధం నెలకొంది. ఇటీవల భారత్ పాకిస్థాన్ మధ్య చోటు చేసుకున్న సైనిక ఘర్షణల వల్ల పాక్ మ్యాచ్‌ను భారత్ ఈ మ్యాచును బైకాట్ చేసే అవకాశం ఉన్నట్లు క్రీడా వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే మాత్రం క్రికెట్ ప్రియులకు తీవ్ర నిరాశ అనే చెప్పవచ్చు.

**ఆసియా కప్ 2025 పాకిస్తాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ , ఫఖర్ జమాన్ , హారీస్ రవూఫ్, హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ వపెర్జ్, మొహమ్మద్ వాపెర్జ్ (వికెట్, మొహమ్మద్ వాపెర్జ్), సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

## ధోనీ కాదు.. ఇండియాలో అతడే నెంబర్ వన్ వికెట్ కీపర్: టీమిండియా మాజీ ఫీల్డింగ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా క్రికెట్ చరిత్రలో బెస్ట్ వికెట్-కీపర్ అంటే ఎవరికైనా ఠక్కున మహేంద్ర సింగ్ ధోనీ చెప్పేస్తారు. రెండు దశాబ్దాలుగా వికెట్ కీపింగ్ పై ధోనీ వేసిన ముద్ర అలాంటిది. స్టంప్స్ వెనకాల కూల్ గా ఉంటూ ప్రత్యర్థులకు తన కీపింగ్ నైపుణ్యాలతో చెమటలు పట్టిస్తాడు. మహేంద్రుడు వికెట్ల వెనకాల ఉంటే క్రీజ్ ధాటి రావడానికి కూడా బ్యాటర్లు సందేహిస్తారు. ముఖ్యంగా స్టంపింగ్ లో ధోనీకి తిరుగులేదు. ఇప్పటివరకు ఎన్నో మెరుపు స్టంపింగ్ లతో క్రేజీ స్టంపింగ్స్ చేశాడు. అయితే టీమిండియా మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్. శ్రీధర్ మాత్రం ధోనీని పొగుడుతూనే టీమిండియా బెస్ట్ వికెట్ కీపర్ గా మరొకరిని ఎంచుకున్నాడు.

ఆర్. శ్రీధర్ ఎంఎస్ ధోని కంటే వృద్ధిమాన్ సాహా బెటర్ వికెట్ కీపర్ అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. సాహా నైపుణ్యాలను ప్రశంసిస్తూ శ్రీధర్ ఇలా మాట్లాడాడు. "సాహా అద్భుతమైన వికెట్ కీపర్. వికెట్ కీపింగ్ చేసేటప్పుడు తన పట్టుదలను చూపిస్తాడు. గ్లోవ్స్ వేసుకుంటే తన ఆటిట్యూడ్ ఇంకోలా ఉంటుంది. జట్టు కోసం ఊహించని స్కిల్స్ తనలో బయటపెడతాడు. ఎక్కువగా మాట్లాడకపోయినా సాహా వికెట్ల వెనకాల ఉంటూ కెప్టెన్ కు కాన్ఫిడెన్స్ ఇస్తూ ఉంటాడు. ఎంఎస్ ధోని కంప్లీట్ ప్యాకేజీ. అతను అన్ని విభాగాల్లో కలిపి నెంబర్ వన్. కానీ వికెట్ కీపర్ విషయంలో మాత్రం వృద్ధిమాన్ సాహా అగ్రస్థానంలో ఉన్నాడు". అని శ్రీధర్ తెలిపాడు. 2010లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సాహా భారత జట్టు తరఫున 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. 11 ఏళ్ల సాహా టెస్ట్ కెరీర్‌లో 92 క్యాచ్‌లు, 12 స్టంపింగ్‌లు ఉన్నాయి. 2014లో ఎంఎస్ ధోని టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాక.. రిషబ్ పంత్ రాకముందే భారత టెస్ట్ జట్టుకు సాహానే దిక్కు. బ్యాటింగ్ కంటె కూడా ఎక్కువగా తన కీపింగ్ స్కిల్స్ తో ఆకట్టుకునేవాడు. ఎన్నో స్టన్నింగ్ క్యాచ్ లు, మెరుపు స్టంపింగ్స్ చేసి మ్యాచ్ లను మలుపు తిప్పిన రోజులు కూడా ఉన్నాయి. ఎన్నో విలువైన ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, తగిన గుర్తింపు పొందలేకపోయాడు. 2021లో సాహా తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు.

# రేర్ ప్లాన్ ను అమలు పరిచిన టాక్సిక్ టీమ్!



జాన్వీ కపూర్ ఫ్యాషన్ మీరు స్టార్లను చూస్తారు



అప్పటివరకు కేవలం కన్నడ ప్రేక్షకులకే పరిచయమైన యష్ లైఫ్ ను కెజిఎఫ్ సినిమా ఒక్కసారిగా మార్చేసింది. కెజిఎఫ్2 తర్వాత యష్ రాక్‌స్టార్ కూడా అయ్యారు. ఆ రెండు సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ తో పాటూ గుర్తింపును తెచ్చుకున్న యష్ తర్వాత ఏ సౌత్ స్టార్ డైరెక్టర్‌తోనో లేదా బాలీవుడ్ కమర్షియల్ డైరెక్టర్ తోనో సినిమా చేస్తారనుకున్నారు.

**లేడీ డైరెక్టర్‌తో యష్ మూవీ**

కానీ యష్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరుస్తూ లేడీ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఓ సినిమాను అనౌన్స్ చేశారు. టాక్సిక్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా డ్రగ్స్ నేపథ్యంలో తెరకెక్కనుండగా, గీతూ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఏకకాలంలో ఇంగ్లీష్ లో కూడా రూపొందుతుంది. టాక్సిక్ కోసం పలు హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా వర్క్ చేస్తున్నారు.

**45 రోజుల యాక్షన్ షెడ్యూల్**

శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం మేకర్స్ 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ ను ప్లాన్ చేశారని తెలుస్తోంది. ఇది చాలా రేర్ గా జరుగుతూ ఉంటుంది. ఎప్పుడైనా సరే మేకర్స్ ఒకేసారి యాక్షన్ సీన్స్ ను తెరకెక్కించరు. బ్రేక్ తీసుకుంటూ పలు షెడ్యూల్స్ లో యాక్షన్ పార్ట్ ను పూర్తి చేస్తారు కానీ టాక్సిక్ టీమ్ మాత్రం ఈ 45 రోజుల షెడ్యూల్ లోనే కీలకమైన యాక్షన్ సీన్స్ షూటింగ్ ను చేయనున్నట్టు తెలుస్తోంది.

**హాలీవుడ్ స్టంట్‌మాస్టర్ నేతృత్వంలో..**

హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ మరియు ఇంకొందరు ఈ షెడ్యూల్ ను మానిటరింగ్ చేస్తున్నారు. కాగా యష్ ఈ సినిమా కోసం చాలా కొత్త లుక్ లోకి మేకోవర్ అయ్యారు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తవగా ఆ అవుట్‌పుట్‌తో మేకర్స్ హ్యాపీగా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, తారా సుతారియా, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.



ప్రతి లుక్‌ని ఎలా రాక్ చేయడం శ్రీముఖికి తెలుసు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com